కేరళసాహిత్యంలో పెచ్చు పెరుగుతున్న చౌకబారుశృంగారమూ, శ్లేష రచనలూ

మళయాళం సాహిత్యం నేను స్వయం వర్కం కలంన రాహిత్య. ఉద్యోగ రహితంఅయినదోరణులతో వాదవడుతూంది. గతంలో పోల్చిచూసి చెప్పగల విమర్శకులు ఆనేడేమంటె ఈ లోపాలు ఉన్నప్పటికీ, మళయాళ సాహిత్యంలో ఇటీవల కొన్ని అత్యున్నతమైన రచనలు లేక పోలేదనీ. యానత్తు సాహిత్యాన్నిచూస్తే దేశంలో ప్రథమ శ్రేణిఅభివృద్ధి నందిన ఇతర భాషలతో సమానంగాను కొన్ని సందర్భాలలో వాటికంటే ముందంజ వేసినదిగాను కూడా ఉందని అంటున్నారు. అయితే ఇది ఒక ఈర డింపువిషయం మాత్రం కాకూడదు. ఎందుకంటే అంతర్జాతీయ స్థాయితో పోల్చి చూసుకుంటే భారతదేశసాహిత్యస్థాయి ఇంకా చాలా వెనుకబడే వుంది.

మళయాళ సాహిత్యం ఈవిధంగా వెనుకబడి ఉండడానికి విస్తృతమైన కారణాలు ఏమిటి? అంటే చెప్పడంకష్టమే. మళయాళ సాహిత్యంలోనేడుఒకరకమైనచౌకబారుతనం. లీడుత్వం, హాస్యసృష్టి ఎందుకున్నవో చెప్పాలంటే అనేక సాంఘిక, చారిత్రకకారణాలు చివరకు మతైక విషయాలనుకూడా కారణంగా చెప్పవలసి రావచ్చు.

అయితే ఈ వెరుకుతనం భీరుత్వం కేవలం శ్రీ పురుషసంబంధాలకే అన్వయించదు. ఏదైనా ఒక పాత్రను పరుషంగా, నీరసంగా మాట్లాడేటట్లు చేసినా అది అమర్యాదకరంగా భావించుకుంటే రచయితలకు కనబడటం లేదు. పుట్టుకలో మధ్యతరగతికి చెందిన వారైనా, కృత్రిమమైన అనేక ప్యూడల్ విలువలను ఇంకా వదలిపెట్టకుండా ఉన్న విలక్షణమైన సామాజిక విషాదకరమైనఅంశం ఇందులో కనబడుతూంది. నరసరానజీర్ణించిపోయిన, ఏ నాడో బూటకంగా తయారైన సనాతన సంప్రదాయాలకు కట్టుబడిపోయి ఉండిన లక్షణాలు కూడా ఇందుకు కారణంగా కనబడుతాయి.

ఈ నాడు మార్క్సిస్టు పెక్స్ రచనలు వేడిపెనరట్లవలె అమ్ముడుపోతాయన్న విషయాన్ని గుర్తించిన రచయిత తన రచనలో "సెక్స్" మోతాదును దారాళంగా పొంపించడానికి చూస్తున్నారు. అందుకు ఎంతమాత్రం వెనుదీయటంలేదు. ఎబ్బెట్టుగా కూడటంలేదు,

హెచ్చుతున్న "సెక్స్" మోతాదు

నర్మగర్భంగా "సెక్సు"ను వీలైనంతగా పొంపించుటానే ఉన్నాడు ఇక కేవలం కొక్కోకాన్ని తలదన్నిన చౌకబారు పచ్చి శృంగార రచనలు రహస్యంగా పుంఖాను పుంఖాలుగా అచ్చవుతూనే ఉన్నాయి సందు గొందుల్లో విరివిగా అమ్ముడవుతూనే ఉన్నాయి ఈచౌకబారు సాహిత్యాన్ని ఉత్పత్తి చేసే వారికి సాహిత్యరీత్యారాణించాలన్నఉద్దేశ్యంఉండనే ఉండదు. వక్రబుద్ధి దేశాలలో ఉత్పత్తి అవుతున్న ఆణాకాని పచ్చి శృంగార డిటెక్టివ్ సాహిత్య'సదుదను'తమరచనలకుసమానాగా చేసుకుని తమ భాషలోకిదించేస్తున్నారు. ఈ భావతుచ్ఛసాహిత్యం గురించి మనంఅంతగా ఆందోళన పడనక్కర లేదు కానిసాహితీపరులుగా ఉన్నవారి రచనలలో హెచ్చుతున్న సెక్సు మోతాదు గురించే మనం పట్టించుకోవలసిన అవసరంఉంది. ఈ రచయితలు నేడు గురించి విస్మయకరమైన "సెక్స్" అన్న ఒకగొప్ప రీయ వాదకం ప్రచారిస్తున్నా, తత్వజ్ఞానపరమైన వర్ణనలతోనే నింపివేస్తున్నారు వక్రోక్తి శాస్త్రం, భారతీయ సంప్రదాయము చెప్పే రీత్యాచెప్పుకోదగిన రచనలు ఎల్లాఅవుతాయి? మానవ జీవితంలోని అగాధాలలోకి దూకడం అంటే, ఏవో నాల్గు అసామాషీ మాటలు చెప్పడం కాదు. అట్టి అగాధాలను తరచినప్పుడు అందులోని విశేషాలను, వైవిధ్యాన్ని చిత్రించటానికి సంపూర్ణతపడాలి, ఒక విపాత్ర మార్గాన్ని. రీతిని అలవరచుకోవాలి. మానవ జీవితం గురించిన ఆత్మావలోకన ఎక్కువ ప్రదర్శితం కావాలి అనుభవాన్ వ్యక్తీకరణలో సునిశిత దృష్టి పద ప్రయోగంలో నూతనత్వం కావాలి కథా కథనంలో కూడా కొత్తదనం చూపాలి.

ఇంగ్లీషు, సాహిత్యంలోను, పశ్చిమదేశాల సాహిత్యంలోను వచ్చిన నూతన రీతులన్నీ, మానవ జన్మ పట్ల, నిగూఢమై అరనని భావ తత్వం పట్ల, అనివార్యమైన మానవుని మృత్యువుపట్ల మానవులలో పెరిగిన కొత్త సానుభూతి వ్యవసాయమే. అస్తిత్వవాదం గురించిన తొలి భావనకు.ఆ తడవరి ఈ వాదం రేకెత్తించిన భావనలను గుణాత్మకమైన మార్పు కనబడుతుంది.

అస్తిత్వవాదం బాగా ఒకరకమైన వేలం వెర్రి వాదంగా ఎంచే అనేకమంది మళయాళ రచయితలు రచనలను పరిశీలించితే ఈ వాదం యొక్క లోతుపాతు లేమిటో తెలియక పోవడం వలన వాదు దీనిపై వాదోపవాదాలకు దిగడం లేదనిపిస్తుంది. చైతన్య స్రవంతి వాదానికి వీరు దూరంగానే ఉన్నారు. సాధారణ రచనలను, కోమన్ రచనలను కొద్ది కొద్దిగా అవి మారిన వాడ, వారిని వక్రంగా అనుకరించడమే లేక భారతీయ అధిభౌతిక శాస్త్రానికి అవిశ్వాసానికి వాదానికి ఎంతమాత్రం పొత్తులేదని ఖండింపడమో జరుగుతూంది. తుచ్ఛవత్తుంబు వేదాంతాలను వీరు ఉపహరించుతూ, దాని ఇవి అరిగి అరిగుచుండాలి పైపైన పడిని చెప్పే పాటిని. పరమ పవిత్రమైన భారతీయ సంప్రదాయాలనీ, వాటిని పస్మరించమారీ వీరు అంటూ ఉంటారు. జన్మ పునర్జన్మల గురించిన భారతీయ అవగాహనగురించి అనేక చిలకపలుకులు పల్లిస్తూంటారు. అయితే జన్మ, పునర్జన్మల మధ్య, ఆ జీవితం గురించి భారతీయ తత్వజ్ఞానం, భారతీయ సంప్రదాయము చెప్పే అనేక విశాల భావాలను వీరు పరిగణనలోకి తీసుకోరు.

అల్పత్వ భావన పర్యవసానం

భారతదేశ సంస్కృతి అనుబడేదానిని భారతీయ తాత్విక చింతనను అవగాహనం చేసుకోకుండా విదరంగాను అర్థం చేసుకోకుండా, పశ్చిమదేశాల పురోగమనాన్ని చూసి అల్పత్వ భావనకో పడటం ఈరెండూ నేడు మళయాళ రచయితలను నిర్వీర్యులను చేస్తున్నాయి నిరుత్తరులను చేస్తున్నాయి. నిజం చెప్పాలంటే పశ్చిమ దేశాలలో నేడు వెలువడుతున్న సాహిత్యంలోను, ఆలోచనా విధానంలోను మళయాళ రచయితలకు ఎంత మాత్రం సాన్నిహిత్యంలేదని చెప్పవచ్చు ఎదిహేనేళ్ళక్రితం ఇబ్సన్ ఎవరో, థామసీహార్డీ ఎవరో తెలియని మళయాళ రచయితలుండేవారు. తమపాఠకులకుగూడా పైవారిరచనల సంగతి ఏమి తెలియదనివీరిభావన. ఒక ప్రముఖ మళయాళ రచయిత ఇబ్సన్ రచనను పక్కీకి పక్కీ అనుసరించి తన స్వంత రచనగా చెలామణీ చేయజూశాడు.

అయితే మళయాళ సాహిత్యంలో కవిత పస్థితి మాత్రం మెరుగుఅని చెప్పవచ్చు. గత తరానికి చెందిన ముగ్గురు గొప్ప కవులు- వల్లథోల్, అప్పన్, ఇల్లూరు - ఇప్పుడు జీవించిఉన్న చూరారచయిత శ్రీ జి. శంకరన్ కురూప్ వీరందరికి తమ తమ విశిష్టమైన శైలి, ప్రాచీన రచనా విధానంలో తమ తమ రీతులను కల్గిఉన్నారు. వీరు విశాల దృక్పథం గల కవితా సంప్రదాయాలను కట్టుబడి ఉన్నారు తప్పితే ఆర్య, ద్రావిడకవితా సంప్రదాయాల మేలుకలయిక అంటూ ప్రత్యేకంగా ఒనగూర్చినది పెద్దగా ఏమీలేదు. 1940 ప్రాంతములలో నయాగరా జలపాతంవలె హోరెత్తించే పదజాలంతో కవితను సృష్టించిన శ్రీ "వంగర పూవం" మాత్రం ఒక కొత్త ఆకర్షణీయమైన బాణీని ఏర్పరచుకొన్నాడు. నూనూగు మాసాల తన్నూయవ్వనంలోనే ఈ రచయిత అద్భుత భావోద్దీపనగల రచనలను చేయగల్గాడు. మాటలపొందిక, వక్రత్వం సరళతలో, కొన్ని సందర్భాలలో అవి అర్థంలేనివి, అర్థంకానివి అయినప్పటికి ఎంతో సొగసును సృష్టించగల్గాడు. ఎంతో చిన్నతనంలోనే ఈరచయిత మృత్యువాత పడ్డాడు. ఆయనతోనే ఆ బాణీ అంతరించింది

ఛందస్సు పరిష్వంగంలో ...

ఇక మిగిలినవారు మళయాళ ఛందస్సు సంకెళ్ళలో చిక్కుకుని ధారవంతోనం అర్థం కోసం మాత్రమేకాక వ్యర్థ పదాలను వాడటానికి అలవాటు పడిన వారు "ప్రాసకోసం ఏర్పెనే ." అన్న ధోరణిలో వ్రాయడానికి అలవాటుపడ్డవారు అంతేకాదు ఎంతో ఉపదేశాలుచేసే ధోరణిలో వ్రాయడానికి అలవాటుపడ్డారు. శ్రీ వెయిరోప్పిల్లి శ్రీధర్ మీనన్ రచయిత "వాగ్లోకం" ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు

ఈ కావ్యం కేరళ సాహిత్యం అంతలో యిది పరకు సుబ్రహ్మణ్యేశ్వరుని గురించిన గొప్ప గొప్ప వర్ణనలూ, పూహలూ, పద చిత్రాలను గుప్పించిన రచనగా అవసరమైన, గగుర్పాటు కల్గించే పట్టాన్ని ప్రవేశపెడతాడు ఆయన పాములు గురించి ప్రచారంలో ఉన్న అన్ని మూఢ నమ్మకాలను ఖండించుతాడు. పాముల పుట్టగా ఉన్న ఆ ప్రాంతాన్ని చేరుచి వాసయోగ్యంగాను, సేద్య యోగ్యంగాను చేసి ఏ విధంగా సస్యశ్యామలం చేసిందీ ఈ కావ్యం అభివర్ణించుకుంది.

ఇది ఒక గ్రామాభివృద్ధి కావ్య కలాపాల చరిత్రగా, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లకు పంచిపెట్టే పుస్తకంగా బాగానే వుంటుంది కాని యిందులో కళాత్మకమైన వాస్తవికత, సామాజిక వాస్తవికత జీవిత వాస్తవికత, కళాత్మక దాల్చిన అనుభవం మాత్రం ఉండదు సమకాలీన రచయితల ప్రమాణాలతోపోల్చిచూసుకునే అవకాశంలేనికొందరు రచయితలు తమ వ్యక్తీకరణలో ఏవిధంగా వెనుకబడు తున్నామో, తమ భావప్రకటనకు తమంతతాము ఎటువంటి గుదిబండలు తగిలించుకుంటున్నామో గ్రహించడంలేదు. తాము గొప్ప రచయితల మనుకునే ఇటువంటి వారి చుట్టూ వారి ఆశ్రితులు, అభిమానులుచేరి భజనల, నన్మానాల గోడలు కట్టివేసి, సంకుచిత పరిధిలో పెట్టి వారిని బైటప్రపంచంలోకి తొంగి చూడకుండా వారు ఏమీ నేర్చుకోకుండాచేయడం వలన జరిగే దుష్పరిణామం ఇదే

వచ్చేవారం
కన్నడ సాహిత్యం : నాటకం

కథానిక

కదిలింది...

—శ్రీ చందు సుబ్బారావు

"ఏం తమ్ముడూ, ఏమిటి కథ? ఏదో కొత్తవార్త విన్నాను. అయినా యేం బాగుండలేదే! పేయక పేయక రొంపిలో పేలవ్ కాలు" వెంకట్రావు వెటకారంగా నిలబడి తెలిసిగా ప్రశ్నిస్తున్నాడు. కఠోరంగా కళ్ళలోకి చూసాను. కర్రతో కొట్టినట్లయింది. తలదించుకున్నాడు, మరిచెట్టు దాటి వెంకట్రాడి కొట్లోకి వెళ్ళాను.

"ఏరోయ్, ఆగు! ఎన్నాళ్ళు తెన్నాళ్ళకు! రక్షంకదిల్లట్టుంది ఓ చిన్నపార్టీ చెయ్యరా" ప్రకాశరావు సిగరెట్ నోట్లోపెట్టుకుని, అగ్గిపుల్ల గీసి దగ్గరగా తీసుకెళుతూ. నాకు చిర్రెత్తింది.

"ఒరేయ్, నీ నోట్లోది సిగరెట్టా, బి. ఏ సర్టిఫికెట్టా..." అన్నాను.

రక్కున సిగరెట్టు తీసివేశాడు పొరపాటు సదేమోననుకుని. "ఏమిట్రా ?" అన్నాడు ముఖం చిట్లించి

"ఇంటర్వెల్స్ పర్‌వర్ట్‌చేసి మాట్లాడకపోవ్వేమీచూడలేదు. కనీసం నరిగా ఊహించలేదు ఒకవేళ నేను అలాచేసినా తప్పులేదు నీపు చాలా ఎత్తుగున్నావనుకుని 'అరిస్టోక్రసీ' అపాదించుకుంటే తరిత ఓపారి జ్ఞాపకం తెచ్చుకో. హీనంగా వెళ్ళినప్పుడు నవ్వుతూ పడిగాపులుపడికనబడినచోటల్లాకాలు త్రొక్కిన తురక నీదేనని గుర్తుంచుకో" అంటూ విసురుగా వచ్చేశాను.

దారిలో యేవో గుర్తుకొచ్చింది కానాలని కనకం ఇంటికేసి నడిచాను. తడికత్రోసాను కనకం లేచి నిలబడింది.

"కూర్చోండి" అని మంచం వాల్చింది. కూర్చున్నాను

"యేటికి విసనబాబూ - నా యింటికొత్తా? పూర్వో మీ కున్న పరువుపోద్ది గందా - నన్నిట్టా తగలణ్ణిసుండి. మీ కూడా యేటికి చెడ్డ పన్లు"

"అది సరేగాని, జగ్గడు వచ్చిపోయేముందు ఏ కేమైనా యిచ్చాడా ?"

"ఏంలేదు, బట్టి సేతులు సూపిండు .."

"మరి వెంకట్రావు?" అడిగాను "

"వెంకటయ్యగోరి దగ్గర జగ్గడి సొమ్మో పంచున్నయంట. అది ఎరగనంటుండంట .."

"మరెలా బ్రతుకుతావు ?'

"....."

"మళ్ళీ..." అన్నాను ఉలిక్కిపడింది "

"ఇంకింత కాలం నెట్టుకుపోవాలి. రత్తం నడిపోయింది. కాల్లు లాగుతుండాయి ... హుమగుదుతూ త్తన్నాడు."

"మరి నిన్నీ వయసులో పోషించే దెవరు ..?"

"....."

ఆఆలోచించి. "నేనొకమాట చెప్పనా?"

వెంటనే నావంక చూసింది నీవేనా చెప్పబోయే దన్నట్లు.

"ఒద్దులే బాబూ ఒద్దు మీ పాలు కారే ఒల్లు యీ మురికిలో ముంచొద్దు. మీకు తెల్దు" ..

"ఏమిటి నీ వనేది " ... ఆగిపోయింది.

"నే చెప్పేది విను..." చెప్పసాగాను.

" .... .. మరి వస్తావా?" తలూపింది. బయట కొచ్చేశాను.

ఊరంతా కనకం లేదిపోతుందని నిర్ణయించారు. కనకం లాంటి కనకం, అంటుకుంటే మాసిపోయే కనకం. వెంకట్రావుగారి ఆగర్భాలేని కాళ్ళపారేశిన కనకం, సువర్ణంమీద కొండరాళ్ళను తుక్కు నడిచిన కనకం, రంగుపోయేదాకా దరించాడు. తర్వాత జగ్గడి ముఖాన విసిరివేశాడు.

తాకిట్టని జగ్గుడు తన కర్కశశరీరం అనుకున్నాడు కనకాన్ని కనకం వెనుకటి చరిత్ర మర్చిపోయింది. జగ్గడి విగ్రహానికి పూలహారం వేసింది జగ్గడు వరమిచ్చాడు, పూజారి వెంకట్రావు పరమీయ నన్నాడు.

జగ్గడి వెంట మిగిన వీరుళ్ళు, గడ్డవనులు, ఏతాం తోడుకలు, నాదుమళ్ళు... తలి చూసింది ఒకరి కిదరయ్యారు. ఇద్దరూ ఒకరయ్యారు. కనకం శరీరం తళతళ లాడింది మెరుగుపెట్టిన బంగారు పుంజంది పెన్నెల్లో. "మామా, చందమామ అట్టుండా దేటికి?" అంది జగ్గడి వెంట కూర్చుని. జగ్గుడు నడుంచాల్చి. 'సీరంటే నేటీ...ఒసి పోయే - అడికంటె నివ్వు సక్కగుంటే ఏగా 'అన్నాడు తబ్బిక్రింద చేసుకుంటూ.

"పాడ్డా ..కంబుల్ బుయంటేవా-' అంది జగ్గడిని చేత్తొనెడుతూ. తాకిన చేతిని గట్టిగా పట్టుకున్నాడు కనకం నిలబడి మంచంమీద కూర్చుంది. పిల్లి గోడ మీద నుంచి దుంగిరి వాళ్ళమీద దూకింది. "ఛీపాడు" అంది కనకం. జగ్గడికిలిచాడు ఓరోజు వెంకట్రావు ..

"నా ఉంగరం నాకిచ్చేయవా" అన్నాడు జగ్గడితో విక్రతంగా నవ్వుతూ

"ఏటిబాబూ, ఊగర త్తగా మాట్లాడండి. పెద్దోళ్ళు, తెలిసినోళ్ళు. ఏటా కూతలు? చెడో ఏడో నా చెంత చేరింది. దగ్గరోరికే నయిందలేను..." విసురుగా వెళ్ళిపోయాడు జగ్గడు.

వికటాట్టహాసం చేశాడు వెంకట్రావు. దానితోగాలి, వెలుతురు, ఎండ నిస్సు, నీళ్ళు అన్నీ బెదిరిపోయాయి.

జగ్గడికి పాము ముట్టిందన్నారు!

ఒక్కసారి వణికి యెగురుతుందనుకున్న కనకం. రెక్కలు తెగిన పక్షిలా మూలబడింది. ఏడ్చింది లబోదిబోమంది. ముఖం నల్లబడింది. వస్త్రులుండి శరీరం కృశించింది. "తెలివితక్కువముండ" అన్నాడు వెంకట్రావు.

* * *

"ఇదిగో కాగితం" గుర్రపుబండి ఆగుతుంది. వందరూపాయలున్నాయి. ఇవివాడుకో నెలకాగానే నీకే యిస్తాడు వాళ్ళు. పని జాగ్రత్తగా నేర్చుకో. నీకేం భయంలేదు... నీలాంటివాళ్ళు బాలాపం దుంటారు. పెళ్ళి ఎలా వున్నావో వృత్తరం వ్రాయించు, ఏం?"

మౌనంగావుంది కాపేపు.

"చినబాబూ, రవణం లేకుండా అడుగుతున్నాను. ఏటనుకోకుండా...?"

"ఏమిటి ?" అన్నాను తనవంక జూసి.

"మీ పెళ్ళాయ్‌ది ..?" చెప్పి యి దాపాను.

"ఓరకన పడ్డెట్టుకుంటాను ... కళ్ళు నిండాను. పుకుమి తల్లికి చెప్పుకోబ్బాయి ఎర్రిపు బండి కదిలింది

"ఎల్లాత్తా"

"ఊం"

కదిలింది బండి నా కళ్ళల్లో నీళ్ళు. వెంకట్రావు గుండ్లో ఎళ్ళు ఊళ్ళో వాళ్ళ నోళ్ళలో నీళ్ళు కలసికట్టుగా కదిలాయి అకస్మి కలసిన మహా ప్రవాహం కదిలింది, స్పురించే నాలుగుబూరులు తోడించిన్రాని కవిత్వంఅనడం నాకు చేతకాదు. అలా నేను వ్రాయలేను' అంటూ దిగంబర కవితను హేళనచేశాడు.

'మిన్నునుండి జలజలా జారు జలజారు తీగెల్లా మన్నుపైజారి నింగినుండి నింపుకు వచ్చిన అమృతధారాలు ఒలకపోస్తున్నట్లుగా నేలపైజారి ధరిత్రి హృదయపు లోలో ఎలి పొరల్లోనికి చొచ్చుకొనిపోయి, మొలకలుగా, విచ్చుకొన్న ముత్యాల వెన్నులుగా జొచ్చుకొనివచ్చి, కృతజ్ఞతతో సింగిసిరాంజనాలిచ్చి వుట్టినందికి. పెట్టినందుకి క్యాతితెచ్చి పేతనం నాటిన వాడి మోహన చిరునవ్వుల తోరణాలు పేర్చి, వర్షంరాదు. ఇది హర్షం అని పించుకున్నా వు పీపుతన్య పు' అంటాడు 'వానచుక్కలో నా స్వగతం' అనే కవితలో శ్రీ వంగపల్లి విశ్వనాథం, కుందుర్తి 'నగరంలో వాన' పోలికలున్నా, యిందులో కుందుర్తి కవితలో వున్నంతగా పరిణతి, సాంఘికదృష్టి కనిపించవు. అయినా వీరి వరిశీలనాశక్తి హర్షణీయం.

వర్షిష్టులైన యువ కవులు సలుగురు మరింతగా కవితా వ్యవసాయం చేస్తారని ఆశిద్దాం.

--అ రో రా

తెలుగు దేశం
(ఉగాది సంచిక)
వెల: 0-50
- ప్రధాన సంపాదకుడు.-
శ్రీ బోయి భీమన్న
ముద్రణ, ప్రచురణ శ్రీపతి
తిరువీధి కోటీశ్వరమ్మ
10-4-6-హుమాయూన్ నగర్
హైద్రాబాద్-28

* * *

మల్లి పాటలు
(గేయ సంపుటి)
రచన : బేడూరి గోపాలరావు
వెల : రెండు రూపాయలు
ప్రతులకు వొడ్డిరిగ్యయ
సాహిత్య సాంస్కృతిక సమితి
వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లా

ఉపాధ్యాయవాణి
ఆంధ్ర ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజిస్టర్డు) అధికార పత్రిక
ఏలూరు మహానగర ప్రత్యేక సంచిక
వెల : : 1 00
సంవత్సరం చందా : 5.00
అర్ధసంవత్సరం చందా : 3.00
విడి ప్రతి : 0.50
పబ్లిషర్, ప్రింటర్, ఎడిటర్
శ్రీ వి. విజయరామరాజు ఎమ్. ఎల్. సి.
అరండల్ పేట, విజయవాడ.2

ఆకర్షణీయమైన ముఖచిత్రంతో, అందమైన గెటప్‌తో ప్రచురింపబడిన ఉపాధ్యాయ వాణి ప్రారంభ సంచిక మా కార్యాలయానికి చేరింది. ఉపాధ్యాయుల దైనందిన సమస్యలను సంబంధించిన అనేక వ్యాసాలతోబాటు ఐక్య ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాణాన్ని కోరుతూ నడుపుట చేసిన విజ్ఞప్తులుకూడా ఇందులో ఉన్నాయి విద్యారంగంపై పరిశీలనాత్మకమైన వ్యాసాలు. ఏలూరులో జరిగిన రాష్ట్ర ప్రథమ కోపాధ్యాయ మహానభ తీర్మానాలు, ఇతర విశేషాలు కూడా ఉన్నాయి. శ్రీ శ్రీ. ఆంధ్ర గార్గ ఆంధ్ర సమైక్యతా ప్రబోధ గేయంతో, చిన్న కథ, సినిమా పేజీతో సంచిక ఎంతో ఆకర్షణీయంగా ఉంది. ఉపాధ్యాయుల కుటుంబాక్షమైన జీవితాలు కూడా ఆకర్షణ చేస్తుంది. ఉపాధ్యాయ వాణి, ఉపాధ్యాయుల సమస్యలపై ఆందోళనతోబాటు నేటి విద్యారంగంలో ఏర్పడిన అవ్యవస్థను రూపుగిరిగిన దానికి ఐక్యఉద్యమ నిర్మాణానికి ఈపత్రిక తోడ్పడ గలదని ఉపాధ్యాయుల అభిమాన పత్రికగా వర్ధిల్లగలదనీ, ఆశించుతున్నాం. ఉపాధ్యాయులే కాదు విద్యారంగంపై ఆసక్తిగల ప్రతి ఒక్కరూ చదవ దగింది

వీచికలు
(కవితా సంకలనం)
కృష్ణమూర్తి, చక్రవర్తి, వెంకట్రావు, విశ్వనాథం
డెమ్మీ 68 పుటలు : వెల రు 1
యువభారతి, 5.కింగ్స్‌వే, నికింద్రాదాధు, దాశరథి అన్నట్లు ఊహించే మేధ, స్పందింప గల హృదయం, రాటుదేరిన కలం కవికి ఉండాల్సిన లక్షణాలలో ముఖ్యం, కాగా, వీరిలో మొదటి రెండు లక్షణాలూ యీ నలుగురు యువకవుల్లోనూ ఉన్నాయని ప్రచురణకర్త లన్నమాట సత్యం.

మొత్తం నలుగురు కవుల్లోనూ అత్యుదయ దృక్పథం కొట్టవచ్చినట్లు కనిపిస్తున్నా, శ్రీ ఇరివెంటి కృష్ణమూర్తి విశ్వనాథవారి నుద్దేశించి వ్రాసిన 'ఆయనొకడున్నాడు', 'బ్రాహ్మీమయ మూర్తి', అనే కవితలు పరస్పర విరుద్ధ భావాలతో కూడుకుని వున్నాయి

'ఎంత వక్కనిదైనా గతమంతా స్వర్గతం గతాన్ని నెమరువేయకు' అన్న కవే 'గత కాలము మేలు వచ్చుకాలము కంటెన్' అనేవిశ్వనాథవారిని 'బ్రాహ్మీమయమూర్తి'లో 'తెనుగు తల్లి నోముల పంట' గా నివాళు లర్పించడం విడ్డూరంగా తోచక మానదు

చక్రవర్తి వేణుగోపాల్ కవితలో 'అద్భుతయాలకి అర్థం వెతికి నాగరికతను నిర్వచించే' ప్రయత్నం కనిపిస్తోంది.

"అంతటా అమావాస్య ఆవరించిన ఈ దేశం చరిత్ర రాత్రిలో చుట్టూరావున్న చీకటిని తిట్టుకొంటూ కూర్చోవడం కంటె ప్రయత్నించి, ఎంత చిన్న దీపాన్నయినా - వెలిగించి, వెలుతురును ప్రసాదించి, జ్యోత్స్నను విదురలేపి ఓ జ్యోతిని వెలిగించడం కావాలి.

అది కలకాలం నిలవాలి : మనకు మార్గదర్శి కావాలి!" అంటారు 'జ్యోత్స్నను తోకొట్టేసినింది!' అన్న తన కవితలో 18 ఏళ్ళ శ్రీ అల్లంరాజు వెంకట్రావు.

'నేనేం వ్రాసేది?' అనే కవితలో 'ప్రపంచంముట్టబుయిందనీ మొదలైనత్రీత్వాన్ని

కళాకేళి
(సాహిత్య మాసపత్రిక)
(ఉగాది సంచిక)
ఎడిటర్ : సోమసుందర్
వెల: రు. 1/- : సంవత్సరచందా రు 7/-
గాంధీనగర్, కాకినాడ-4

బాల్యాపిష్టాలు గడచి, ఇన్నాళ్ళకు దక్కని బాహ్యాలంకరణతో, అర్థిక పౌష్టవ సూచకాలైన అడ్వర్‌టైజ్‌మెంట్లతో కళాకేళి ఉగాది సంచికతో ఎండవ సంవత్సరంలో అడుగుపెట్టడం ముదావహమైన విషయం.

ఇందులో పుసినంతా అప్పలస్వామి, ఆంధ్ర. సి. నా. రె. కుందుర్తి. సోమసుందర్, వే నరసింహారెడ్డి, శ్రీకాంత్, (మరో) ఇస్మాయిల్, కె శివారెడ్డి, మిరియాల రామకృష్ణ, తిరువళయ్యల కవితలు యువకవులు వీ. బాబూరావు, నిశాంతి, అదృష్ట దీపక్‌ల లౌలకరి కవితలు ఉన్నాయి.

త్రిరంగం శ్రీనివాసరావు 'నా కవిత్వం' అన్న వ్యాసం ఆయన పూర్తి చెయ్యవలసిన స్వీయ చరిత్రలో (ఆధునిక, అభ్యుదయ సాహిత్య చరిత్రలో) ఒక భాగంగా భాసిస్తోంది శ్రీ శ్రీ 'నా కవిత్వం' కథను పూర్తి చేస్తే ఎంతబాగుండును !

యిరువురాలు కీర్తికలో వి ఎ జనిస్మోహన్ రాబర్ట్ ప్రాస్టైపై వ్రాసిన వ్యాసం వ్యాసాంతంలో యిచ్చిన ప్రాస్టు గేయాను వాదం 'చీపిన చాటలు' బాగున్నాయి

డెర్రోల్డ్‌బెహ్ట్ బర్జన్ మూలానికి డా॥ ఎస్. పి. ఎస్. రావు అనువాదం, పావుకాదు స్వగతం' అన్న గేయంబాగుంది.

ఎజ్రాపౌండ్‌ను ఇలియట్, జాయిస్, మెక్లిష్ ప్రభృతులు పౌండ్ గురుత్వాన్ని అంగీకరించారు కాబట్టి అధునికాంధ్ర కవితాసీమ పరిధిగా పేర్కొన్న శ్రీ ఆర్, ఎమ్. బల్లా తన 'ఎజ్రాపౌండ్' అన్న వ్యాసంలో ఎజ్రా పౌండ్ కవితా ప్రాశస్త్యాన్ని పూర్తిగా ప్రతిపాదించలేక పోయారేమోననిపించక మానదు

కవిత్వతత్వానికిసంబంధించినసూక్తులతో శ్రీ హర్ష కూర్చిన 'దేహళి' మననం చెయ్యదగినవుంది.

బలివాడ కాంతారావు 'నగ్నసుందరి' వి. నరశారెడ్డి 'మర్రిచెట్టునీడలో' డా పి. రాజారామ్ 'స్మృతుల అంచులు' అన్న కథ లున్నాయి.

'నేనొక్కగాయకుడు' పేరున కె. వి. రమణారెడ్డి, తిలక్ 'అమృతం కురిసినరాత్రి' కవితాసంపుటిపై చేసిన 'ఒక' పరిశీలనవుంది. చెల్లాచెదురుగావున్న తిలక్ కవితలన్నీయిప్పుడికైనా గ్రంథరూపం తాల్చాయికాబట్టి, తిలక్ కవిత్వంపై 'అనేక' పరిశీలనలు రావలసినఅవసరాన్ని రమణారెడ్డి 'ఒక' పరిశీలనముందుకు తెచ్చింది. నిష్పక్షపాత దృష్టితో విమర్శకులు యిందుకు పూనుకుంటారని ఆశిద్దాం.

పోతే సంపాదకీయంలో 'కలహంలో కలని మెలిని జీవించడంకంటె స్నేహంగా వేరింటి కాపురాలు పెట్టుకోవడంలో తాకికలిగే ప్రమాదమేమీ లేదని మేముద్ఘాటిస్తున్నాం !! తెలంగాణా సోదర ప్రజానీకం అభివృద్ధి చెందడానికి, ప్రత్యేక తెలంగాణయే సారవమైతే అత్యవసరంగా దాన్ని వారు సాధించుకొనే హక్కు వారి కున్నది!" అన్న వక్రాయదం కర్త ఉద్ఘాటన వారు పునర్విమర్శించు కోవలసినదిగా ఉందని గుర్తు చేస్తున్నాం.

వివరాలెంత తగ్గితే ముఖచిత్రం అంత బాగుండే అవకాశముంది.

—అ రో రా

కథ
కథ చెప్పకుండా పోయే పాత సాంప్రదాయం

మళయాళ రచయిత తాను ప్రాయోగికంగా ఇలా చేస్తున్నానని అంటున్నాడు. కాని ఇంతకంటే హాస్యాస్పద విషయం మరొకటిలేదు. అయితే ఈ ప్రయోగాలలో లోతైన పరిశీలన కాని, మానవ జీవితానుభవాలను మథించడం గాని, ఏమీ కనబడటంలేదు రచనలలో ఇటువంటి సునిశిత పరిశీలన లేనపుడు అవి ప్రయోగశీత్యాచెప్పుకోదగిన రచనలు ఎల్లాఅవుతాయి? మానవ జీవితంలోని అగాధాలలోకి దూకడం అంటే, ఏవో నాల్గు అసామాషీ మాటలు చెప్పడం కాదు. అట్టి అగాధాలను తరచినప్పుడు అందులోని విశేషాలను, వైవిధ్యాన్ని చిత్రించటానికి సంపూర్ణతపడాలి, ఒక విపాత్ర మార్గాన్ని. రీతిని అలవరచుకోవాలి. మానవ జీవితం గురించిన ఆత్మావలోకన ఎక్కువ ప్రదర్శితం కావాలి అనుభవాన్ వ్యక్తీకరణలో సునిశిత దృష్టి పద ప్రయోగంలో నూతనత్వం కావాలి కథా కథనంలో కూడా కొత్తదనం చూపాలి.

ఇంగ్లీషు, సాహిత్యంలోను, పశ్చిమదేశాల సాహిత్యంలోను వచ్చిన నూతన రీతులన్నీ, మానవ జన్మ పట్ల, నిగూఢమై అరనని భావ తత్వం పట్ల, అనివార్యమైన మానవుని మృత్యువుపట్ల మానవులలో పెరిగిన కొత్త సానుభూతి వ్యవసాయమే. అస్తిత్వవాదం గురించిన తొలి భావనకు.ఆ తడవరి ఈ వాదం రేకెత్తించిన భావనలకు గుణాత్మకమైన మార్పు కనబడుతుంది.

అస్తిత్వవాదం బాగా ఒకరకమైన వేలం వెర్రి వాదంగా ఎంచే అనేకమంది మళయాళ రచయితలు రచనలను పరిశీలించితే ఈ వాదం యొక్క లోతుపాతు లేమిటో తెలియక పోవడం వలన వాదు దీనిపై వాదోపవాదాలకు దిగడం లేదనిపిస్తుంది. చైతన్య స్రవంతి వాదానికి వీరు దూరంగానే ఉన్నారు. సాధారణ రచనలను, కోమన్ రచనలను కొద్ది కొద్దిగా అవి మారిన వాడ, వారిని వక్రంగా అనుకరించడమే లేక భారతీయ అధిభౌతిక శాస్త్రానికి అవిశ్వాసానికి వాదానికి ఎంతమాత్రం పొత్తులేదని ఖండింపడమో జరుగుతూంది. తుచ్ఛవత్తుంబు వేదాంతాలను వీరు ఉపహరించుతూ, దాని ఇవి అరిగి అరిగుచుండాలి పైపైన పడిని చెప్పే పాటిని. పరమ పవిత్రమైన భారతీయ సంప్రదాయాలనీ, వాటిని పస్మరించమారీ వీరు అంటూ ఉంటారు. జన్మ పునర్జన్మల గురించిన భారతీయ అవగాహనగురించి అనేక చిలకపలుకులు పల్లిస్తూంటారు. అయితే జన్మ, పునర్జన్మల మధ్య, ఆ జీవితం గురించి భ